

ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు :పోలీసు శాఖలో ఉన్న ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయొద్దని ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి సిబ్బందికి సూచించారు. శుక్రవారం రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు నగరంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో పోలీసు సంక్షేమ దివాన్‌ను నిర్వహిం చారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది నిర్వహించిన కవాతును వీక్షించారు. ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. అడిషనల్ యస్.పి. (అడ్మిన్),(క్రైమ్స్), (ఏఆర్) , ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్‌పి

పేదలకు భూ పంపిణీ

హక్కు పత్రాలు పంపిణీ చేసిన మంత్రి 'కాకాణి'

పొదలకూరులో పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి -పొదలకూరు

పార్టీలకతీతంగా అర్హత గల పేద రైతులందరికీ భూములను పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించి వ్యవసాయ భూమి హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని శు క్రవారం ఆయన ప్రారంభించారు. పొదలకూరు పట్టణంలోని పివిఎన్ ఫంక్షన్ హాలులో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులకు భూమి హక్కు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల 24 వేల 709 కుటుంబాలకు పట్టాలను పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో సిఎం వైస్ జగన్మోహన్ రెడ్డి ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. రైతుల చిరకాల కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన కతజ్ఞతలు తెలిపారు. రైతుల బాగోగుల గురించి ఆలోచించే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. కలెక్టర్ ఎం హరి నారాయణన్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 25వేల మంది రైతులకు వివిధ భూములకు సంబంధించి హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేస్తా మన్నారు. జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, పొదలకూరు జెడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ,మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, రైతులు, మండల వైకాపా నాయకులు పి. రమణారెడ్డి, కె .చిన్న బ్రహ్మయ్య, బి. సురేష్ కుమార్ రెడ్డి ,మద్దిరెడ్డి రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎం. శేఖర్, సోమా భాస్కర్, ఎం. శివశంకర్, ఎస్కే అంజాద్ ఆర్.జయమూర్తి రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి ఉన్నారు.

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్: ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అసైన్డ్ భూములకు సంబంధించి అర్హులైప పేదలకు పట్టాలు పంపిణీ చేసినట్లు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శు క్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నూజివీ డులో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల 24 వేల 709 మంది రైతులకు 35 లక్షల 44 866 ఎకరాలకు సంబంధించి పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందనా్రు. నెల్లూరు జిల్లాకు సంబంధించి సుమారు 38వేల ఎకరాలు పేద బడుగు బలహీన వర్గాల రైతులు సంపూర్ణ హక్కుదారులుగా మారతారన్నారు.

అభివృద్ధి పనులను బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరికి వివరిస్తున్న రైల్వే అధికారులు

అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : నెల్లూరు పట్టణంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి శుక్రవారం పర్యటించారు. నెల్లూరు రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివద్ధి పనులను ఆమె పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులను అధికారులు ఆమెకు వివరిం చారు. ఈ సందర్భంగా పురం ధేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధికి కేంద్రం సహకరించడం లేదని బిజెపిపై రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తుం దన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న పను లను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రజలకు చూపించాలనే ఉద్దేశ్యంతోనే ఇక్కడికి వచ్చామన్నారు. నెల్లూరులో రైల్వే స్టేషన్‌ను రూ. 102 కోట్లతో కేంద్ర ప్రభుత్వం ఆధుని కీకరిస్తోందని ఆమె తెలిపారు. జిల్లాకు చెందిన బిజెపి నాయకులు ఉన్నారు.

జూనియర్ కళాశాలలో తనిఖీ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరులోని తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా వత్తి విద్యాధికారి మధు బాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కళాశాలను సందర్శించిన తర్వాత విద్యార్థులతో మాట్లాడుతూ చదువే 'మీ ఆయుధం కావాలని వారికి సూచించారు. కలలు కనటం కాదు.. వాటిని సాకారం చేసుకోవడానికి ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం కళాశాలలో పూర్తికా వచ్చిన నాడు- నేడు పనులను పరిశీలించారు. డి విఇఒ పాటు కళాశాల ప్రిన్సిపాల్ కదిరి నాగేశ్వరరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

19న పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్స్ సంక్షేమ భవనంలో ఈ నెల 19న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసి యేషన్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌పివిఎన్ మూర్తి , అధ్యక్షులు ఎస్‌ఎం గౌస్ తెలిపారు. ఈ మేరకు శు క్రవారం వారు ఓ ప్రకటన విడదుల చేశారు. పెన్షనర్ల సమస్యలపై చర్చిం చనున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం ముఖ్య అతిధిగా హాజరు కానున్నట్లు తెలి పారు. ఈసమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు అధిక సం ఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

వైసిపి పాలనలో

బిసి కార్పొరేషన్లు నిర్వీర్యం

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్

ఐక్యతను చాటుతున్న బిసి సంఘాల నాయకులు

వైసిపి పాలనలో బిసి కార్పొరేషన్లు నిర్వీర్యం అయ్యాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ విమర్శించారు. శుక్రవారం నెల్లూరు మిని బైపాస్ రోడ్డులోని మహేశ్వరి- పరమేశ్వరి కళ్యాణ మండపంలో పలు బిసి కుల సంఘాలు, ప్రజా సంఘాలతో టిడిపి బిసి సెల్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీద రవిచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను టిడిపి అందించిన ప్రోత్సాహం వల్లనే బిసిగా సుదీర్ఘకాలం నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నానన్నారు .బలహీనవర్గాలకు మేలు చేయాలన్న ఆలోచనతోనే చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా బిసి భవన్లు నిర్మించారని గుర్తు చేశారు. జిల్లాలో మాజీ మంత్రి అయిన అనిల్ కుమార్ జిల్లాలో బీసీ భవన్ ను నిర్మిం చలేకపో యారన్నారు. గొప్ప శాఖకు మంత్రిగా ఉండిఆయన వల్ల జిల్లాకు, బిసి వర్గాలకు ఒరిగిందేమీ లేదన్నారు. పలువురు బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్ల నాణ్యతపై

క్వాలిటీ కంట్రోల్ బృందం తనిఖీ

ప్రజాశక్తి - లింగసముద్రం

రోడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని అంగిరేకుల పాడు గ్రామంలో శుక్రవారం పంచాయతీరాజ్ శాఖ క్వాలిటీ కంట్రోల్ అధికారుల బృందం తనిఖీలు నిర్వహించింది. 2018లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అంగిరేకులపాడు గ్రామంలో సిమెంట్ రోడ్లు తదితర 80 లక్షల రూపాయల విలువైన 8 అభివద్ధి పనులు జరిగాయి. వాటికి సంబంధించిన బిల్లులను పూర్తిగా కాంట్రాక్టర్‌కు చెల్లించకపోవడంతో ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి బిల్లుల కోసం కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు హైకోర్టును ఆశ్రయించాడు. హైకోర్టులో కాంట్రాక్టర్ కు అనుకూలంగా ఉత్తర్వులు రావడంతో బకాయి బిల్లుల చెల్లింపు కోసం అధికారులు కసరత్తు ప్రారంభించారు. 2018 లో జరిగిన పనుల నాణ్యతను తనిఖీ చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం కోసం పంచాయతీరాజ్ శాఖ క్వాలిటీ కంట్రోల్ డిఈఈ లోకనాథ్ ఆధ్వర్యంలో అధికారుల బందం అంగిరేకులపాడు గ్రామంలో తనిఖీలు నిర్వహించింది. సిమెంట్ రోడ్ల నాణ్యత తనిఖీ చేయడం కోసం శాంపిల్స్ ను సేకరించామని, థర్డ్ పార్టీ లేబరేటరీలో పరీక్షలు నిర్వహించి నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని లోకనాథ్ తెలిపారు.

టిటిడి ఇఒ ధర్మారెడ్డిని తొలగించాలి

టిటిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : ధర్మారెడ్డి టిటిడిఇఒగా కొనసాగే అర్హతలేదని ఆయనను తక్షణమే టిటిడి పదవి నుంచి తొలగించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని టిడిపి కార్యాల యంలో శుక్రవారం ఆనం వెంకట రమణారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి ఇఒగా ఉన్న ధర్మారెడ్డి ఢిల్లీ కేంద్రంగా రక్షణ శాఖలో ఎస్టేట్ అధికారిగా పనిచేశారన్నారు. ధర్మారెడ్డిది మున్సిపాలిటీలో సర్వేయర్ స్థాయి మాత్రమేననిఆయన ఎద్దేవా చేశారు. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలకు అన్ని దస్త్రాలతో వస్తే చర్చకు సిద్ధమని ధర్మారెడ్డి విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నాన్నారు. సమయం, వేదిక ఎప్పుడు చెప్పిన తాను సిద్ధమేనన్నారు. చీఫ్ సెక్రటరీ స్థాయి తనకుందని ధర్మారెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉంద న్నారు. సీనియర్ ఐఎఎస్‌లకే టిటిడి హోదా అర్హత ఉంటుం దని, ఐఎఎస్ కానీ ధర్మారెడ్డిని టిటిడి ఈఒగా ఎలా అర్హులని ఆయన ప్రశ్నించారు. ధర్మారెడ్డి కోసం తిరుమలలో ఫేక్ పోస్టు సష్టించారన్నారు. టిడిటి ఇఒగా పనిచేసేందుకు ఆయనకు అర్హత లేదన్నారు. తక్షణమే ధర్మారెడ్డిని తొల గించి టిటిడి ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని ఆనం వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న ఆనం వెంకట రమణారెడ్డి

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్‌కు చెందిన 50 కుటుంబాలు శుక్రవారం రూరల్ ఎంఎల్‌ఎ కార్యాలయంలో ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వారందరికీ సముచిత స్థానం ఉటుందన్నారు. కష్టకాలంలో ఎంతోమంది ముందుకు విచ్చేసి టిడిపిలో చేరుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, క్లస్టర్ ఇంఛార్జులు సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, జలదంకి సుధాకర్, కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి ఉన్నారు.

విత్తన శుద్ధితో నాణ్యమైన దిగుబడి..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :వరిలో విత్తన శుద్ధిని పాటించడం వల్ల నాణ్యమైన దిగుబడి సాధించొచ్చని జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ మారుతీదేవి పేర్కొన్నారు. శుక్రవారం తోటపల్లి గూడూరు మండలం వెంకన్నపాలెం, పోట్లపూడి, ఇస్కపాలెం రైతు భరోసా కేంద్రాలలో రబీ సీజన్ ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం జరిగింది. ఎంఎఒ వివి శిరీష రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎడిఎ మారుతీ దేవి, ఎఒలు శైలజ, మధురిమ పాల్గొన్నారు. మారుతీ దేవి మాట్లాడుతూ రబీలో సాగు చేస్తున్న పంటలకు విత్తన శుద్ధి చేసి సస్య రక్షణ చర్య లతో యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు .ఇస్కపాలెం, వెంకన్నపాలెం విఎఏలు ఎస్డి. షర్మిల, ఎస్. ఝాన్సీ ఉన్నారు.

అయ్యప్పలకు అన్నదానం

ప్రజాశక్తి - ఉలవపాడు : మండలంలోని కరేడు గ్రామంలో అయ్యప్ప స్వాములకు కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటూరు నాగేశ్వర రావు - సౌజన్య ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అయ్యప్పలు భారీగా హాజరయ్యారు.



నిర్వాహకులు చిట్టా సుబ్బారెడ్డి (కాపు) అసూది గాలి రామిరెడ్డి, చిట్టా సుబ్బారెడ్డి, చిట్టా ప్రభాకర్ రెడ్డి, చిట్టా శ్రీను స్వామి, చిట్టా బంగారు రెడ్డి, చిట్టా వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆర్‌టిసి కార్మికులను వేధించడం సరికాదు

ఎస్‌డబ్ల్యుఎఫ్ నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్‌టిసి కార్మికులు

ప్రజాశక్తి-నెల్లూరు :నెల్లూరు ఆర్‌టిసి - 2 డిపో మేనేజర్ కార్మికుల పట్ల అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా ఎస్‌డబ్ల్యుఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో శు క్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి - 2 డిపో ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు మాట్లాడు తూ డ్రైవర్లను బలవంతంగా టిమ్ సర్వీసులకు పంపడం దారుణ మన్నారు. డ్రైవర్లు టిమ్స్ సర్వీసులు నడపడం తమకు కష్టంగా ఉంటుందని, తమకు అటువంటి డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తే అందుకు అంగీకరిం చకపోవడం దారుణమన్నారు. పల్లె వెలుగు డ్రైవర్లు కెఎంపిఎల్ పేరుతో వేధించడం సరికాద న్నారు. కార్మికులపట్ల మానసికగా, శారీరకంగా ఇబ్బం దులకు గురి చేస్తు వేదింపులకు పాల్పడటం సరికాదన్నారు. డిపో మేనేజర్ వ్యవహార శైలి మార్చుకోవాలన్నారు. 50 మంది కార్మికులు డిపో అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె ఖాయ్యుమ్, కె. చంద్రయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఎన్. రాజశేఖర్, ఎ.కష్ణయ్యలు పాల్గున్నారు.

జగనన్న లే అవుట్‌లో పరిశీలన

ప్రజాశక్తి -కందుకూరు

మండలంలోని కొండికందుకూరు పంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన జగనన్న అర్బన్ లే అవుట్‌ను టిడిపి నేతలు శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. కందుకూరు పట్టణంలో నివసించే పేదలకు, పట్టణానికి 6 కిలోమీటర్ల దూరంలోని కొండి కందుకూరు వద్ద మూడేళ్ల కిందట వైసిపి ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. ఈ లేఅవుట్ ను నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, ఇతర నాయకులు పరిశీలించారు. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. నేలపైనే బేస్మెంట్లు వేసి, నిర్మాణాలు ప్రారంభించారని తెలిపారు. లేఅవుట్లో మూడు వంతులు నిర్మాణాలు మొదలు కాకపోగా, ఆ ప్రాంతమంతా చిల్ల చెట్లు మొలిచి చిట్టడవిని తలపిస్తోందని మీడియా ముందు మాట్లాడారు. కేవలం అధికార పార్టీ నేతల జేబులు నింపటానికి మాత్రమే పట్టడానికి దూరంగా లేఅవుట్ ఏర్పాటు చేసినట్లు స్పష్టంగా అర్థమవుతోందని నాగేశ్వరరావు ఆరోపించారు. ఆ ప్రాంతంలో అప్పట్లో ఎకరం ధర 8లక్షల లోపే ఉండగా, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో 13.5 లక్షల చొప్పున 13 ఎకరాలు కొనుగోలు చేశారని నాగేశ్వరరావు తెలిపారు. ఈ వ్యవహారంలోనే కోటి రూపాయలకు పైగా అవినీతి జరిగినట్లు తెలుస్తోందని ఆరోపించారు. దివి శివరాం మాట్లాడుతూ రెండు సెంట్ల స్థలంలో నిర్మించే ఇంట్లో ఎలా నివసిస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ముందు చూపుతో, లేటెస్ట్ టెక్నాలజీ తో జి ప్లస్ త్రీ ఇళు కట్టిస్తే... జగనన్న కట్టిస్తున్న అగ్గిపెట్టె ఇళ్లను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు.

ఇంటింటా 'ఇంటూరి' ప్రచారం

కందుకూరులో ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు పట్టణంలోని 12వ వార్డు షాదీ ఖానా ప్రాంతంలో టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ ' కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి నాగేశ్వరావు పాల్గొని ఇంటింటా తిరుగుతూ టిడిపి మినీ మ్యానిఫెస్టో వివరాలను వివరించారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వారుడ అధ్యక్షులు మంగపాటి శ్రీను, స్థానిక నాయకులు రాజశేఖర్, కోటపూరి శ్రీను, సయ్యద్, నాయబ్, రసూల్, రెహమాన్, హజీర్, సిరాజ్ , సలాం, ఆరిఫ్, మస్తాన్,వలి, ఇమ్రాన్, చెమిడిగుంట రాజశేఖర్, జక్కుల వెంకటరావు, గొట్టిముక్కల గోవర్ధన్, కసుకుర్తి ప్రభుకుమార్, దారా ఆత్రేయ, సాదు మనోజ్, మేడికొండ రమేష్, కోరుకొండ విష్ణు, భాస్కరరావు, జక్కుల శ్రావణ్, కాకుటూరి కుమార్, జక్కుల విజయ్, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య ఉన్నారు.

నెల్లూరు సిటీ : ప్రజలను ఎవరిని అడిగినా ఈ వైసిపి అరాచక పాలన మాకొద్దు బాబోయ్..అంటున్నారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరం 44,46 డివిజన్‌లో బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. పొంగూరు నారామయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పాల్గొన్నారు. టిడిపి మినీ మ్యానిఫెస్టోను వివరించారు.

నెల్లూరులో ప్రచారం చేస్తున్న పొంగూరు నారాయణ

గ్రంథాలయంలో కవి సమ్మేళనం

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక రేబాలవారి వీధి ప్రాంతంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పుర స్కరించుకొని శుక్రవారం కవిసమ్మేళనం, కవిత సమీక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్యఅతిధిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతు శారద హాజరై ప్రారంభించారు. జిల్లాకు చెందిన 28 మంది కవితా రచ యిత్రులు పాల్గొని వారు రచించిన విలువైన పుస్తకాలను జిల్లా గ్రంథాలయానికి బహు కరించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయాధికారి సిహెచ్ ప్రసాద్ ఉన్నారు.

క్షేత్రస్థాయిలో విద్యార్థులు పర్యటన

ప్రజాశక్తి -కందుకూరు : టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరుకు చెందిన వక్ష శాస్త్ర, జంతు శాస్త్ర విద్యార్థులు శుక్రవారం వెంకటాద్రి పాలెంలోని జిల్లెలమూడి వెంకటేశ్వర్లు కు చెందిన ఆర్గానిక్ ఫార్మింగ్ పంట పొలాల్లో క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఐదు ఎకరాల్లో రసాయనాల వాడకం లేకుండా ఆర్గానిక్ పద్ధతిలో సాగు అవుతున్న 15 రకాల కూరగాయల పెంపకాన్ని పరిశీలించారు. అనేక మెల కువల్ని వెంకటేశ్వర్లుద్వారా తెలుసుకున్నారు. కళాశాలలో ఆర్గానిక్ ఫామింగ్ ను ప్రకతి వ్యవసాయ పద్ధతుల్లో గత రెండేళ్లుగా విద్యార్థుల చేత ప్రాక్టీస్ చేయిస్తున్నామని కళాశాల వక్ష శాస్త్ర అధ్యా పకులు, డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి, శ్రీ బాలు నాయక్ తెలిపారు. జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఐ. అనూష, శ్రీమతి డి. ఇంద్రజ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి -సైదాపురం :మండల కేంద్రమైన సైదాపురంలో వినియోగదారుల అవసరాల నిమిత్తం, అదనంగా ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు విద్యుత్ అధికారులు శ్రీకారం చుట్టారు. సైదాపురం పంచాయతీలో రోజు, రోజుకు, విద్యుత్ వినియోగం పెరుగు తుండటంతో, వినియోగదారులు విద్యుత్ సరఫరా విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో అధికారులు, విని యోగదారుల అవసరాల నిమిత్తం గురువారం ట్రాన్స్ ఫార్మర్స్ ఏర్పాటు పనులను వేగవంతం చేశారు. సైదాపురం మండలం విద్యుత్ శాఖ ఏ.ఈ. శేషాద్రి ఆధ్వర్యంలో, లైన్ మెన్ అనీల్, తన సిబ్బందితో కలసి సైదాపురంలోని పలు ముఖ్యమైన చోట్ల నూతనంగా ట్రాన్స్ ఫార్మర్లు, పాడైపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ లైన్ మెన్ అనీల్ మాట్లాడుతూ అదనంగా ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్ ఫార్మర్స్ వల , వినియోగదారులు,విద్యుత్ విషయంలో పడుతున్న సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని తెలిపారు. పునరుద్దరణ పనుల వల్ల విద్యుత్ సరఫరాకు కొంత మేర అంతరాయం ఏర్పాడుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ప్రజాశక్తి-కావలి రూరల్

మండల పరిధిలోని ఆనెమడుగు పంచాయతీ మొండి దిన్నెపాలెం గ్రామంలో బాలికకు శనివారం వివాహం జరుపుతున్నట్లు సమాచారం తెలుసుకొన్న జిల్లా సిసిపిఎల్ కన్వీనర్ అబ్దుల్ అలీం, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు షేక్ ఖాదర్‌బీ, బ్రహ్మయ్య, కావలి అంగన్‌వాడీ అధికారులు, ఎసిడిపిఒ శారద, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, మొండి దిన్నెపాలెం సచివాలయ సిబ్బందితో కలిసి బాల్య వివాహానికి సన్నాహాలు జరుపుకుంటున్న ఇంటివద్దకు వెళ్లారు. బాల్య వివాహం చేయడం చట్టరీత్యా నేరమని బాలిక తల్లిదండ్రులతో మాట్లాడారు. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను వివరించారు. వారి కుటుంబ సభ్యులకు బాల్య వివాహం చేయడం చట్టరీత్యా నేరమని అలా చేసిన వారిని, పెళ్లికి హాజరైన వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు ఉంటాయని బాలిక తల్లిదండ్రులకు, బంధువులకు, తెలియజేశారు. ఈ సందర్భంగా బాలిక తల్లిదండ్రులకు, గ్రామస్తులకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. దాంతో బాలిక తల్లిదండ్రులు సమ్మతించి బాలిక మైనర్ తీరిన తర్వాత వివాహం చేస్తామని తెలియజేసి లిఖితపూర్వకంగా అందజేశారు.

విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని పోకలవారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ సహిత పోతురాజు నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రెండవ రోజైన శుక్రవారం ఉదయం విగ్రహాల గ్రామోత్సవం గణపతి విగ్రహ చండీ అభిషేకాల హోమం, రుద్రాభిషేకం సాయంత్రం లలితా సహస్రనామార్చనలు, శాంతి పోషక హోమం, మంగళ హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అమ్మవారు గ్రామంలోని వీధులలో దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పూజలలో పాల్గొన్నారు. 20వ తేదీ వరకు ప్రతిరోజు వివిధ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని మండలంలోని ప్రతిఒక్కరూ అమ్మవారిని దర్శించుకోవాలని గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

బిట్రగుంట రైల్వే యార్డ్‌లో పరిశీలన

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంట రైల్వే యార్డులో శుక్రవారం విజయవాడ డివిజనల్ సీనియర్ డి.ఎం.ఇ రవి పరిశీలించారు. బిట్రగుంట రైల్వే యార్డులో యాడ్ లైట్ చెకింగ్ షెడ్‌లైట్ కోసం అదనంగా మరొక రైలు ట్రాక్ ఏర్పాటు, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ఆదేశాల మేరకు గజశక్తి శాఖ సమన్వయంతో రైల్వే అధికారులు పరిశీలించారు. ఎగువ, దిగువ మార్గంలో వెళ్లే గూడ్స్ రైళ్లను తనిఖీ చేసేందుకు బిట్రగుంటలో సుమారు రూ.12 కోట్లతో అదనంగా మరొక ట్రాక్‌ను ఏర్పాటు చేయనున్నట్లు రైలు అధికారులు తెలిపారు. వీరితోపాటు గజశక్తి శాఖ డి.ఇ. శోభన్ బాబు, బిట్రగుంట స్టేషన్ సూపరింటెండెంట్, రైల్వే సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీ సాయి గణేష్ ట్రేడ్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో స్థానిక ఉదయగిరి రోడ్డులో ఉన్న పోలీస్ పెట్రోలు బంకు పక్కన పోలీస్ గ్రౌండ్లో శ్రీ సాయి గణేష్ ట్రేడ్ ఫెయిర్ అండర్ వాటర్ ఫిష్ ఎగ్జిబిషన్‌ను ముఖ్య అతిథిగా వచ్చిన షణ్ముగం ప్రారంభించారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలోనూ ప్రజలు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా మరిన్ని చూడదగ్గ ఈవెంట్స్ ఉన్నాయన్నారు. ఈ ఎగ్జిబిషను ప్రతిరోజు మధ్యాహ్నం 3గంటల నుండి రాత్రి 10గంటల వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఎగ్జిబిషన్లో మొట్టమొదటిసారిగా మనకు కావలి చరిత్రలో రంగురంగుల చేపల ప్రదర్శన ఉంటుందని, ఎగ్జిబిషన్లో అండర్ వాటర్ టన్నుల్ అనేక రంగురంగుల చేపల మధ్య అద్భు తమైన అనుభూతిని పొందుతారని చేపల మధ్యలో ఉన్న ఈ ఆహ్లాదకరమైన రంగురంగు చేపల మధ్యలో మనుషులు నడుచుకుంటూ పోతుంటే ఒక మధురమైన అనుభూతి కలుగుతుందన్నారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి-కోవూరు

బాధ్యతల విషయంలో అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలని తహశీల్దార్ ఎం.పద్మజ అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల బిఎల్ఒలు, సూపర్‌వైజర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నియోజకవర్గ పరిధిలో 11వేలు ఫారం-6, 7, 8 కు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ దరఖాస్తులను నిశితంగా పరిశీలించి సకాలంలో వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా తగుచొరవ తీసుకోవాలన్నారు. ఇంకా పలు కేంద్రాల్లో మృతులకు సంబంధించిన వారు ఓటర్ల లిస్ట్‌లో ఉన్నారని, ఒకటికి రెండుసార్లు ఆ వివరాలు నిశితంగా పరిశీలించాలన్నారు. అదేవిధంగా ఓటరుకు సంబంధించిన ఫొటోల విషయంలో కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడా కూడా డబుల్ ఎంట్రీ లేకుండా చూడాలన్నారు. ఈ సమీక్షలో డిప్యూటీ తహశీల్దార్ ఇలియాజ్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్ రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ సుధా, బిఎల్ఒలు ఉన్నారు.

టిడిపి 2వ క్లస్టర్ సమావేశం

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాను సారం 2వ క్లస్టర్ ఇన్‌ఛార్జి, కావలి పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబు రావు ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో యూనిట్ ఇన్‌ఛార్జులు బొట్లగుంట శ్రీహరినాయుడు, పోతుగంటి శ్రీకాంత్, ఆత్మకూరు నాగ రాజు, ఇనగంటి అనిల్, బూత్ కన్వీనర్లు, వార్డు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ఇన్‌ఛార్జి బ్రహ్మయ్య మాట్లాడుతూ టిడిపి గెలుపునకు తమ వంతుగా కృషి చేయాలని, బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తెలియజేశారు.

నాగులచవితి వేడుకలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వెలసి ఉన్న మానసాదేవి ఆలయంలో నాగుల చవితి సందర్భంగా శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే విరువూరు, గొల్లపల్లి, వేంపాడు, తూర్పు బోయమడుగుల, గువ్వాడి, కొండాయపాలెం, పెద్దిరెడ్డిపల్లి గ్రామాలలో మహిళలు వేకువజామునే నైవేధ్యాలను తీసుకొని పుట్ట వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. దాంతో మండలంలో మహిళలు భక్తిశ్రద్ధలతో ఆకర్షనీయంగా నిలిచారు.

భారీస్థాయిలో అన్నదానం

ప్రజాశక్తి-కోవూరు : ప్రాంతంలోని నాగులపుట్ట వద్ద శుక్రవారం నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రామిరెడ్డి దయాకరరెడ్డి ఆధ్వర్యంలో భారీస్థాయిలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్.మల్లికార్జున్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎస్.నరసింహులురెడ్డి, ఎంపిటిసి రాజగోపాల్, మాజీ ఎంపిటిసి సూర్యనారాయణ. తదితరులున్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కోవూరు : శ్రీ పార్వతి సమేతా మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే శుక్రవారం సందర్భంగా ఆలయంలో స్వామివారికి, అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు కార్తీకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి.సురేష్, ధర్మకర్తలు పి.మోహన్, ఏ.హనుమారెడ్డి, భక్తులున్నారు.

'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ'

కరపత్రాలు పంచుతున్న మాజీ ఎంఎల్ఎ బొల్లినేని

ప్రజాశక్తి-కొండాపురం : కొండాపురం బిసి కాలనీలో శుక్రవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండా పురంలో జరిగిన మండల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు పాల్గొన్నారు. మండలం లోని అన్ని పంచాయతీల నాయకులతో బూత్ వైజ్ రివ్యూ చేశారు. 2024 ఎన్నికల్లో ఉదయగిరి టిడిపి అభ్యర్థిగా తానే పోటీ చేస్తున్నానని ఎవరికీ ఎటువంటి అనుమా నాలు వద్దు అని తెలియజేశారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజలకు వైసిపి ఆరాచకాలను వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మామిళ్లపల్లి ఓంకార్, క్లస్టర్ ఇన్‌ఛార్జి చెరుకూరి వెంకటాద్రి, జిల్లా అధికార ప్రతినిధి యారవ కృష్ణయ్య, నాయకులు పోలినేని ,రమేష్ నర్రా నారాయణ, పదర్ల తిమోతి, బద్ధిపూడి మాచర్ల, వేములపాటి మణి కుమార్, చాగంటి క్రిష్ణ, చిట్టాబత్తిన బాలయ్య, నర్రా చెంచు నాయుడు, గద్దె రాగయ్య, చెరుకూరి నవీన్, కుంకు మోహనరావు, వల్లూరు వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ 2వ వార్డులో కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం "బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచి పెట్టారు. అదేవిధంగా ప్రజలకు టిడిపి అందించే పథకాలను వివరిస్తూ, వారికి ఏడాదికి వచ్చే ఆదాయాన్ని తెలియ బరుస్తూ, బాండురూపంలో "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్డులను అందించారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, టిడిపి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ఏ విధంగా ఉన్నాయో.. మరి ఈరోజు కనీసం రోడ్లపై తట్టెడు మట్టి వేసిన దాఖలాలు లేవని, ప్రజలు ఆలోచించాలని వివరించారు. 2వ వార్డులో పర్యటిస్తుంటే అడుగడుగునా మహిళల్లో టిడిపికి మంచి స్పందన ఉందని, వార్డులోని సమస్యలు పట్టించుకోని ఎంఎల్ఎపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుందని తెలియజేశారు. వార్డులోని సమస్యలపై అధికారులైన

కావలిలో కరపత్రాలు పంచుతున్న నాయకులు

పట్టించుకోండని పత్రికా విలేకరుల సమక్షంలో కోరారు. కరెంటు ఛార్జీల పెంపు, కరెంటు కోతలు, ఆర్‌టిసి బస్సు ఛార్జీల పెంపు ఇలా ప్రతి దానిపై పెంచుకుంటూ పేదవారిని ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని టిడిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జితోపాటు పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, వార్డు పార్టీ కన్వీనర్ గుండ్లపల్లి రమణయ్య, వార్డు అధ్యక్షులు దామా సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా, పట్టణ పార్టీ బిసిసెల్ అధ్యక్షులు గుండ్లపల్లి శివాజీ, 3వ వార్డు అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, పొన్నాతి భాస్కర్, గయాజ్, ఏజాజ్, శ్రీనివాసుల రెడ్డి, నలమోతు శ్రీను, గొట్టిపాటి రాము,అంబటి కిషోర్, జి.వి.సురేంద్ర, నాతాని యానాది నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ప్రజాశక్తి-అల్లూరు

పోలీసుల ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్న దళిత యువకుడి మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. శుక్రవారం అల్లూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి మాట్లాడారు. రెండు రోజుల కిందట హోంమంత్రి తానేటి వనిత కొవ్వూరు నియోజకవర్గంలో దొమ్మూంట గ్రామ దళిత యువకుడు దమ్ము మహేంద్రను పోలీసులు తీసుకొనిపోయి పోలీసు స్టేషన్లో వై.ఎస్.ఆర్. పార్టీ ఒత్తిడితో చిత్రహింసలు పెట్టారన్నారు. అనంతరం మహేంద్ర ఇంటికి వచ్చి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఇది కేవలం ఎవరో ఫ్లెక్సీలు చింపారనే నెపంతో జరిగిందన్నారు. హోంమంత్రిని కలసి దళిత సంఘాల ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్‌కు వెళితే ఆ ఊరి రెడ్డిని తీసుకుని రమ్మని అంటున్నారని, ఇదేమి న్యాయంమని ప్రశ్నించారు. సామాన్య పేదవాడు పోలీసు స్టేషన్‌కు వెళ్లి న్యాయం అర్థిస్తే ఈ విధంగా మాట్లాడడం, ప్రతీ పోలీస్ స్టేషన్లో ఆనవాయితీ అయిందన్నట్లుగా ఆమె నవ్వుకోడం అన్యాయమన్నారు. ఈ విధంగా అనేక చోట్ల

నిరసన ధర్నా చేపడుతున్న నాయకులు

దళిత, గిరిజనులపై దాడులు చేస్తూ వైసిపి నాయకుల ఒత్తిడి మూలంగానే పోలీసువారు దారుణంగా కొట్టి చంపుతున్నారని తెలిపారు. పోలీసులు ఇటీవల 6మంది సి.ఐ.లు 7మంది ఎస్.ఐ.లు సస్పెండ్ అయ్యారని తెలిపారు. ఇది వైసిపి వారి ఒత్తిడి మేరకే జరుగుతుంటే పోలీసువారి ఉద్యోగాలతో ఆడుకుంటున్నారని తెలిపారు. వై.ఎస్.ఆర్. పార్టీ వారు కొట్టమనడం వల్లే పోలీసులు కొట్టి ఈ విధంగా రాష్ట్రంలో అభాసుపాలు అవుతున్నారని తెలియజేశారు. అందుకనే జగనన్న ప్రతినిత్యం ఒక దళితుడిని చంపేకన్నా.. ఒకరోజు చెబితే ఆరోజు దళితులను తీసుకొస్తాం.. అందరినీ కాల్చి చంపండి అని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో బాపట్ల సత్య వతమ్మ, గడ్డం ప్రసూనమ్మ, కాకాణి వెంకయ్య, జెడ్డా వాసు, ఎంఆర్‌పిఎస్ నాయకులు కోటయ్య, అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మంత్రి రోజా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సీతారామపురం

రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి, నగరి నియోజకవర్గ ఎంఎల్ఎ ఆర్‌కె రోజాకు వైసిపి రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి, గుండుపల్లె సర్పంచ్ చప్పిడి తిరుపతిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గం కోటను టూరిజంగా, ఉదయగిరి దుర్గం, ప్రముఖ శైవ క్షేత్రమైన ఘటిక సిద్ధేశ్వరంలను అభివృద్ధి పరచడంలో మంత్రి రోజా తనవంతు కృషి చేశారన్నారు.

నిందితులపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-విడవలూరు

మాట్లాడుతున్న ఎస్‌పి తిరుమలేశ్వర్‌రెడ్డి

నేరాలకు పాల్పడిన వారిపై పోలీసులు దృష్టి సారించి అదుపుచేయాలని ఎస్‌పి తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశించారు. విడవలూరు పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ సంక్షేమ దినోత్సవ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తీర ప్రాంతమైన ఈ మండలంలో అపరచితులు ఉంటారని సముద్రంలో జరిగే ప్రమాదాలు చోరీలపై నిఘా పెట్టాల్సిన ఆవశ్య కథ పోలీస్‌లపై ఉందన్నారు. మద్యం సేవించి యువకులు అధికంగా ఉన్నారని తెలిపారు. దానివల్ల అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడే పరిస్థితి ఉందన్నారు. చిల్లర దొంగతనాలను కూడా అరికట్టి శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్‌పై ఉందన్నారు. దొంగ తనాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేరాలు చేసిన వారు ఎటువంటి వారైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. మారుమూల ప్రాంతాలలో మత్స్యకారులు గ్రామాలున్నాయని రొయ్యలు, చేపలు సాగు ఎక్కువశాతం సాగు చేస్తున్నారని గుంతలలో సరుకులు దొంగ తనంగా ఎత్తుకు పోయి అవకాశాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా బర్రెలు, ఆవులు మేకలు కూడా చోరీ చేసి వేరే ప్రాంతానికి తరలించి దొంగతనంగా అమ్ముకొనే ముఠాలు కూడా ఉంటాయని వీటిని అరికట్టేందుకు పోలీస్‌లు నిఘా పెట్టాలని సూచించారు. ఎస్‌పివెంట అడిషనల్ ఎస్‌పి హిమావతి, రూరల్ డిఎస్‌పి వీరాంజనేయ రెడ్డి, కోవూరు సిఐ డి.వెంకటేశ్వర రావు, విడవలూరు ఎస్ఐ ఆంజనేయులు, బుచ్చి ఎస్ఐ మహేంద్రతో కలిసి రామలింగేశ్వర స్వామిని జిల్లా ఎస్‌పి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్, ఆలయపాలక మండల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిని జిల్లా చేయాలి

మాట్లాడుతున్న ఉదయగిరి జిల్లా ఉద్యమ నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి

మెట్టప్రాంతంలో వలసలు, నిరుద్యోగ నిర్మూలన అరికట్టాలంటే ఉదయగిరిని జిల్లాగా ఏర్పాటు చేయాలని ఉదయగిరి జిల్లా ఉద్యమ నాయకులు డాక్టర్ వేణుగోపాల్ షేక్ దస్తగిరి అహ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రగతి జూనియర్ కాలేజీ విద్యార్థులకు జిల్లా ఆవశ్యకతను వారు వివరించారు. ఉదయగిరి జిల్లా ఏర్పడితే 33 ప్రభుత్వ కార్యాలయాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. అంతేకాకుండా విద్య, వైద్య రంగాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, ప్రాణాంతక మైన వ్యాధులు సంభవిస్తే సుదూర ప్రాంతాలైన నెల్లూరు, చెన్నయ్, తిరుపతి, బెంగళూరు లాంటి ప్రాంతాలకు వెళ్లకుండా ఆ వసుతులన్నీ ఇక్కడే సమకూర్చ బడతాయన్నారు. ఉన్నత విద్య కోసం దూరప్రాంతాలకు వెళ్లకుండా విద్యార్థులకు ఇక్కడే ఉండి చక్కటి విద్యను అభ్యసించవచ్చున్నారు. ఉదయగిరిని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే మెట్ట ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసుకోవచ్చని విద్యార్థుల దశనుండే ఈ ఉద్యమం ప్రాముఖ్యతను తమ కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులకు అవగాహన కల్పించి శాశ్వత పరిష్కారమైన ఉదయగిరి జిల్లా వచ్చేవరకు ఉద్యమానికి విద్యార్థులు కూడా చేపట్టే ఉద్యమాలకు సహకరించాలన్నారు. పార్టీలు, నాయకులు మనకు అవసరం లేదని, ఏ పార్టీ వారైతే మన ఉద్యమానికి తోడై ఉంటారో ఆ పార్టీకే మనం మద్దతు ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఉదయగిరి జిల్లా ఏర్పాటు కోసం ప్రశ్నించండి, పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్ళు తప్ప అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉదయగిరి జిల్లా నేతలు రామిరెడ్డి, ఖాదర్‌బాషా, శివ శంకర్, మొయినుద్దీన్, భాస్కర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.30వేలు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణానికి చెందిన సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర కుమార్తె కుమారి లిఖిత నిర్వహిస్తున్న సంయుక్త నృత్య కళా నిలయం అద్దెకు సంబంధించి, హామీనిచ్చిన ప్రకారం శుక్రవారం రూ.30వేల అద్దెను బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అందజేసింది. ఈ సందర్భంగా సంయుక్త నృత్య కళానిలయం నిర్వాహకురాలు గంగపట్నం లిఖిత మాట్లాడుతూ ఏప్రిల్‌లో జరిగిన సంయుక్త సేవాసంస్థ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు సంయుక్త నృత్య కళానిలయానికి అవసరమైన ఇంటి అద్దెను, బిఎంఆర్ ట్రస్ట్ ద్వారా పంపుతామని, ఇచ్చిన హామీ ప్రకారం 6నెలలకు సంభందించిన అద్దె రూ.30వేలను పంపించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే బిఎంఆర్ ట్రస్ట్ ద్వారా త్వరలో సంయుక్త నృత్య కళా నిలయాన్ని కూడా నిర్మిస్తానని, నృత్య కళానిలయం నిర్మాణం జరిగే వరకూ నృత్య కళానిలయానికి అవసరమైన అద్దెను బిఎంఆర్ ట్రస్ట్ ద్వారా చెల్లిస్తామని తెలియజేసిన, పేద బడుగు, బలహీన వర్గాల, ఆశాజ్యోతి బీద మస్తాన్ రావుకు సంయుక్త నృత్య కళానిలయం ద్వారా హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం కావాలి

ప్రజాశక్తి-కోవూరు

జగనన్న గృహ నిర్మాణాలు మరింత వేగవంతమయ్యేలా ఆయా మండలాల ఎఇలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని గృహనిర్మాణ శాఖ డిఇ దయాకర్ అన్నారు. కోవూరులోని గృహ నిర్మాణ శాఖ డీఈ కార్యాలయంలో శుక్రవారం ఆయన నియోజన పరిధిలోని గృహ నిర్మాణశాఖ ఎఇలతో నిర్మాణ పనులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే నిర్మాణ పనులు ప్రభుత్వం నిర్ధేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం ఇచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కూడా వారికి కేటాయించిన జగనన్న కాలనీల్లో గృహాల లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా దృష్టి పెట్టాలన్నారు. అనంతరం మండలాల వారీగా నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణ శాఖ ఎఇలు మాధవయ్య, వెంకటేశ్వర్లురెడ్డి, పెంచలయ్య, తదితరులున్నారు.

జలజీవన్ మిషన్ పనులు వేగవంతం కావాలి

ప్రజాశక్తి-కోవూరు : ప్రజలకు సురక్షిత నీరు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన జలజీవన్ మిషన్ పనులు మరింత వేగవంతమయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యుఎస్ ఎఇ జగదీష్ పేర్కొన్నారు. ఇనమ డుగు గ్రామ పంచాయతీలో ఈ పనులకు సంబంధించి పంచాయతీ కార్యదర్శి నాగరాజుతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జలజీవన్ మిషన్ పనులకు నిధులు కొరత లేదని పనులు చేపట్టిన వారు ప్రభుత్వ నిర్ధేశించిన నిబంధనలకు లోబడి పనులు చేపట్టాలన్నారు. సచివాలయ సిబ్బంది, తదితరులున్నారు.

'కాకర్ల' ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-సీతారామపురం

ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ ఏర్పాటు చేసిన కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పేద ప్రజల కోసం ఎన్‌టిఆర్ సంజీవనీ ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య సేవలు, ఉచిత మందుల పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా 178వ రోజైన శుక్రవారం "సంజీవని ఆరోగ్యరథం ద్వారా సీతారామపురం నారాయణమ్మ పేట గ్రామం వద్ద అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీతో కూడిన వైద్య సేవలందించారు. 116మంది గ్రామస్తులకు డాక్టర్లు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

'గీతాంజలి' విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-కోవూరు

ఆల్ ఇండియా సౌత్‌జోన్ ఎంపికల్లో గీతాంజలి ఇంజనీరింగ్ విద్యార్థులు ముందంజలో ఉండి విజయకేతనం ఎగురవేసినట్లు ప్రిన్సిపాల్ సందీప్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఈటర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు. కడప, అన్నమయ్య జిల్లా రాజంపేట అన్నామాచార్య టీమ్ విశ్వవిద్యాయంలో జరిగిన అఖిల భారత్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో తమ విద్యార్థులు అశోక్, అశ్వని, సౌత్ జోన్ కబాడీ పోటీలో రాను, తిరుపతి జారాను ఇంజనీరింగ్ ప్రాంగణంలో జరిగిన సౌత్ జోన్ కబాడీ పోటీలో పూర్ణ చందు, సునీల్, జేయన్ ఓలియు. కలికిరిలో నిర్వహించిన హాకీలో సౌత్ పోటీలో ముగ్గురు గ్రహీతలున్నారు.

భారీగా తరలిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-ఉదయగిరి

బిసిల అఖిలపక్ష సమావేశానికి ఉదయగిరి నుండి మండల కన్వీనర్ చితన బోయన బయన్న అధ్వర్యంలో టిడిపి నేతలు భారీగా తరలివెళ్లారు. శుక్రవారం మండల నేతలు నెల్లూరులోని మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణమండపం జరిగే బిసిల సమావేశానికి తరలి తమ ఉనికిని చాటారు. ఈ సమావేశంతో వైసిపి నేతలు ముఖ్యమంత్రికి వణుకు పుట్టిస్తుందని ఈ ఐక్యత జగన్ ప్రభుత్వం దిగేవరకు తీవ్ర ఉద్యమాలకు సిద్ధంగా ఉంటామని పలువురు ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గం మాజీ ఎంఎల్ఎ ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకటరామారావు ఆదేశాలు టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబు యాదవ్ సూచనలతో ఈ

ఐక్యతను చాటుతున్న టిడిపి నేతలు

సమావేశానికి అధికసంఖ్యలో టిడిపి నేతలు హాజరయ్యామన్నారు. కార్యక్రమంలో మండల బిసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారుల నియామకం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలో 27వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు జరగబోయే కులగణన సర్వేకు 12 సచివాలయాలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు శుక్రవారం ఎంపిడిఒ చేవూరు శ్రీదేవి ప్రకటనలో తెలిపారు. సచివాలయానికి కేటాయించిన ప్రత్యేక అధికారులు సచివాలయ సిబ్బంది, వలంటీర్లను సమన్వయం చేసుకుంటూ కులగణన సర్వే తప్పులు లేకుండా నిర్వహించేటట్లు పర్యవేక్షించాలన్నారు. పక్కాగా సర్వే నిర్వహించేలా సహకరించాలన్నారు.

కావలెను

SKKR Govt.Jr కళాశాల, దామరమడుగు నందు ఇంగ్లీష్ పోస్టు ఖాళీగా ఉంది. ఇందుకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 50% మార్క్స్ ఉండాలి. ఇంతకుముందు గెస్ట్ ఫ్యాకల్టీ గా పనిచేసిన వారికి మరియు రిటైర్డ్ గవర్నమెంట్ ఇంగ్లీష్ లెక్చరర్‌కు ప్రాధాన్యత ఇవ్వబడును. అప్లికేషన్స్ కళాశాలలో ఇవ్వడానికి చివరి తేది: **21-11-2023**
ఇంటర్వ్యూ : **22-11-2023**

ఇట్లు
కళాశాల ప్రిన్సిపాల్
SKKR Govt. జూనియర్ కాలేజ్,
దామరమడుగు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా

మాట్లాడుతున్న తహశీల్దారు ఎంవికె సుధాకర్

బిఎల్‌ఒలతో తహశీల్దారు సమీక్ష

ప్రజాశక్తి-సీతారామపురం

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని బిఎల్ఒలతో తహశీల్దార్ ఎంవికె సుధాకర్‌బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన నేపథ్యంలో అందులో ఏమైనా ఓటర్ల మార్పులు చేర్పులు, నూతన ఓటు హక్కు కోసం దరఖాస్తులను స్వీకరణ కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. బిఎల్ఒలు వారి పరిధిలోని గ్రామాల్లో ఉండి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. అదేవిధంగా నూతనంగా ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారాలను బిఎల్ఒల వద్ద ఇవ్వాలని లేదా ఆన్‌లైన్‌లో గానీ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. సమావేశంలో ఆర్ఐ శ్రీనివాసులు, ఎఎస్ఒ రాజేశ్, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు, బిఎల్ఒలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ ఈశ్వరమ్మ

బయోమెట్రిక్ హాజరు వందశాతం ఉండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

సచివాలయ సిబ్బంది వలంటీర్లు 100శాతం బయోమెట్రిక్ హాజరు వెయ్యాలని ఎంపిడిఒ దేవరకొండ ఈశ్వరమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంగళరావు నగర్ సచివాలయంలో ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందబాటులో ఉండాలని అందరికీ సహాయ సహకారాలు అందించాలన్నారు. ముఖ్యంగా వలంటీర్లు సచివాలయం సిబ్బందితోపాటు వందశాతం బయోమెట్రిక్ హాజరు ఉదయం 10:30 గంటలకు సాయంత్రం 5గంటలకు హాజరు తప్పకుండా వేయాలన్నారు. లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వలంటీర్లు చేపట్టే ప్రతీసర్వే వందశాతం పూర్తి చేయాలన్నారు. కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి హీన, వెల్ఫేర్ అసిస్టెంట్ మమత, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL SENIOR CIVIL JUDGE GUNTUR
OS 168/2022

Between:
Thummuri Nagi Reddy ...Plaintiff
And
Guntupalli Srinivasa Rao & another ...Defendants

To
D2:- Medasani Srinivasa Rao
S/o Narasimham, R/o Damacharla,
B.C.Colony, Ramapuram Village,
Varikuntapadu Mandal,
S.P.S.R Nellore Dist.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాదికి కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించినను మీరు తీసుకోనందున మహారాజశ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసియున్నందున. ది.07-12-2023 ఉదయం గం.10-30 ని॥లకు కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీకోర్టు వారిచే మీ పరోక్షముగా విచారించి తీర్మానించ బడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది:07-12-2023

అట్లూరి శివరామకృష్ణారెడ్డి, అట్లూరి కీర్తిరెడ్డి, దంటు వెంకటరెడ్డి, వాది తరపున న్యాయవాదులు, గుంటూరు, సెల్.నెం.9553051515

IN THE COURT OF THE PRL SENIOR CIVIL JUDGE GUNTUR
IA No.371/2022 in OS 168/2022

Between:
Thummuri Nagi Reddy ...Petitioner/Plaintiff
And
Guntupalli Srinivasa Rao & another ...Respondents/Defendants

To
2nd Respondent/2nd Defendant:-
Medasani Srinivasa Rao S/o Narasimham, R/o Damacharla, B.C.Colony, Ramapuram Village, Varikuntapadu Mandal,
S.P.S.R Nellore Dist.

పై నెంబరు IA No.371/2022 in OS 168/2022 లో 2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తం ఎన్నిసార్లు కోర్టు ద్వారా పంపినను మీరు తీసుకోనందున శ్రీకోర్టు వారు పేపరు ద్వారా ఆర్డరు వేసినారు. ది.07-12-2023 ఉదయం గం.10-30 ని॥లకు కోర్టు వారి ఎదుట హాజరై మీరు గాని, మీ న్యాయవాది ద్వారా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షముగా శ్రీకోర్టు వారు విచారించి తీర్మానింపబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది:07-12-2023

అట్లూరి శివరామకృష్ణారెడ్డి, అట్లూరి కీర్తిరెడ్డి, దంటు వెంకటరెడ్డి, పిటీషనరు/వాది తరపున న్యాయవాదులు, గుంటూరు, సెల్.నెం.9553051515

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి -సైదాపురం: మండల కేంద్రమైన సైదాపురం లోని కెనరా బ్యాంకు వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తూర్పు పూండ్ల గ్రామానికి చెందిన సాంబయ్య అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై సైదాపురం నుంచి, తూర్పు పూండ్లకు వెళ్తుండగా అదుపు తప్పి రోడ్డుపై పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. తలకి బలమైన గాయం కావడంతో స్థానికులు గుర్తించి 108కు సమాచారం అందించారు.

సంగంలో అన్నదానం

ప్రజాశక్తి-సంగం

స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారణలో ఉన్న అయ్యప్ప స్వాములకు గురుస్వామి పోలయ్య స్వామి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు దాతల సహకారంతో జరుగుతున్న ఈ అన్నదాన కార్యక్రమంలో సంగంతో పాటు చుట్టుపక్కల గ్రామాల అయ్యప్ప స్వాములు పాల్గొని పూజలు నిర్వహించి భిక్ష చేస్తున్నారు. అయ్యప్ప స్వాములకు ఈ అన్నదాన కార్యక్రమం నెలరోజులపాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కాలువల్లో పూడికతీత పనుల్లో అవినీతి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: నెల్లూరు జిల్లాలో జరిగిన నీటి వధా... కాలువల్లో పూడిక తీయకుండానే తీసినట్లు చూపి 100 కోట్లు స్వాహా చేసిన వ్యవహారంపై విచారణ జరిపించాలని కోరుతూ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి లేఖ వ్రాస్తున్నానని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేర్ల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడిన ఇరిగేషన్ అధికారులను వదిలేసి నిజాయతీగా ఈ క్రాఫ్ వివరాలు వెల్లడించిన జేడీఏను సరెండర్ చేయడం బాధాకర మన్నారు. సరెండర్ చేయాల్సింది జె డి ఏ నీ కాదని పెత్తనం చేసిన మంత్రుల్ని సరెండర్ చేయాలన్నారు.సోమశిల పరిధిలో జరిగిన నీటి వధతో రూ.2700 కోట్ల విలువైన 13.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడిని రైతులు నష్టపోయారన్నారు. ఈ నష్టానికి జిల్లా మంత్రి, ఇన్ చార్జి మంత్రి, జిల్లా ఉన్నతాధికారులు బాధ్యత వహించి రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలన్నారు. అన్నదాతలపై తనకున్న చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టమన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



విడవలూరులో

ప్రజాశక్తి-అనంతసాగరం : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 4వరోజు శుక్రవారం మండలంలోని గ్రంథాలయ ప్రాముఖ్యత ర్యాలీని గూర్చి టిజిఎస్ఎం జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బట్రెడ్డి లక్ష్మీప్రసన్న ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ బాల్యం నుండి విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవడం వల్ల విజ్ఞానం పెరిగి వారి జీవిత గమ్యాన్ని చేరుకుంటారన్నారు. టీవీలు, సెల్‌ఫోన్లు చూసే కన్నా ఒకమంచి పుస్తకం చదవడం ఎంతో మేలన్నారు. గ్రంథ భాండాగారి నారాయణరావు పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మెట్టుకూరు సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కరీం మోహిద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మహాకవులు, రచయితలను గౌరవించి, వారి గురించి పిల్లలకు తెలియజేయాలని 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నాలుగో రోజు శుక్రవారం కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు అనే కార్యక్రమం గ్రంథాలయ అధికారి నిరూప ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పంచాయతీ సెక్రటరీ హరిప్రసాద్ విచ్చేశారు. కవులు, సెమినార్ల, రచయితల గురించి పిల్లలకు తెలియజేశారు. గ్రంథాలయంలో జరుగుతున్న వారోత్సవాలను గ్రామస్తులు వినియోగించుకోవాలని తమ పిల్లలను సకాలంలో పంపించాలని గ్రంథాలయ అధికారి కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతసాగరంలో

మత్తుకు యువత బానిసలు కావొద్దు..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మత్తుకు యువత బానిసలు కావొద్దని ఎస్ఇబి సిఐ బాలకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మైపాడు పట్టపుపాలెం మత్స్యకార యువతకు మత్తు పదార్థాలపై, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఇబి సిఐ బాలకృష్ణ మత్స్యకార మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఇలా జరగకుండా యువత జాగ్రత్త తీసుకుని మంచి మార్గంలో నడవాలన్నారు. మంచికి మారుపేరుగా ఉన్న మత్స్యకారులు తమ రంగంలో రాణించాలి కానీ, మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దన్నారు. ఇలా ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన కొన్ని వెంటనే తమకు తెలియబరచాలన్నారు. మంచిమార్గంలో నడిచి తమ కుటుంబానికి తమ గ్రామానికి మంచిపేరు తేవాలని తెలిపారు. మత్తు పదార్థాలు మొదట అలవాటుగా రానురాను వ్యసనంగా మారి జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఇబి సిబ్బంది, మత్స్యకార యువత పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పలుచోట్ల నాగుల చవితి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని పలు ప్రాంతాలలో శుక్రవారం నాగుల పుట్ట వద్ద ఆలయాలలో నాగ శిలల వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవత పుట్టలో పాలు పోసి చలిమిడి నానబెట్టిన సజ్జలు నైవేద్యాలుగా సమర్పించారు. అనంతరం పుట్ట చుట్టూ నాగదేవత రక్షణ కోరుతూ సాంప్రదాయం మేరకు దారాలు చుట్టారు. ఇదే క్రమంలో ఆత్మకూరు పట్టణంలోని పంట వీధిలోని రామాలయం, అలగనాథ స్వామి ఆలయంలోని ఆలయం వద్ద, కాశీనాయన ఆశ్రమంలోని నాగేంద్ర స్వామి, శివాలయం, నాగేంద్రపురంలోని రామాలయం నాగుల పుట్ట, వెంకటేశ్వర స్వామి ఆలయం పక్కన నాగేంద్ర స్వామి వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. దీపారాధనలో చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు పంచిపెట్టారు.

నాగుల చవితికి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-బిట్రగుంట : నాగుల చవితి పర్వదినం సందర్భంగా శుక్రవారం కావలి టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు బోగోలు మండలం విశ్వనాథరావుపేట గ్రామంలో ఉన్న శ్రీ నాగవరపమ్మ గుడిలో ఉన్న పుట్ట చుట్టూ ప్రదర్శనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో బోగోలు మండల టిడిపి అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు, ఎన్నబత్తిన వెంకటేశ్వర్లు, ఎల్.సుధీర్ బాబు, ఎల్.మాధవరావు, కాంట్రా రఘురాం నాయుడు, వెంకటేశ్వర్లు రెడ్డి, శ్రీధర్ ఆవుల సురేష్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలో నాగుల చవితి సందర్భంగా పుట్టల వద్ద శుక్రవారం భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. సంగం శివాలయంలో భక్తులు నాగశిలల వద్ద పూజలు చేశారు. నాగ శిలల చుట్టూ భక్తిశ్రద్ధలతో దారంకట్టి పాలు పోశారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం నాగుల చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామాలలోని పుట్టల వద్దకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి మొక్కులను తీర్చుకొని భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. దాంతో నాగుల పుట్టల వద్ద మహిళలు, భక్తులతో సందడి వాతావరణం నెలకొంది.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల వ్యాప్తంగా శుక్రవారం నాగులచవితి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పుట్టలో పాలుపోసి కోడిగుడ్లు పూలతో పూజలు నిర్వహించి, పండ్లు కొబ్బరి వడపప్పు చలివిడి ముద్దలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు:నెల్లూరు నగరంలోని శెట్టిగుంటరోడ్డు వద్దనున్న నాగేంద్ర నగర్ పుట్టవీధి వద్ద శుక్రవారం నాగులచవితి వేడుకలు జరిగాయి. అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.శనివారం మధ్యాహ్నం నాగేంద్ర నగర్ పుట్ట వద్ద అన్నదానం చేయనున్నట్లు నిర్వహకులు కుక్కుపల్లి శ్రీనివాసులు, సి.హెచ్ వెంకట రమణ, కె.సుబ్బారావు, పి.హరి, కె.వెంకటేశ్వర్లు, నాగేంద్ర తెలిపారు.

నిబంధనలకు "కౌస్తుభం" తిలోధకాలు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు పొందక పోవడమే కాకుండా రియల్ ఎస్టేట్ రెగ్యులారిటీ అథారిటీ (రెరా) నిబంధనలకు తూట్లు పొడిచి రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లు విక్రయాలు సాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఉదంతమిది. వివరాల్లోకి వెళితే...తోటపల్లిగూడూరు మండలం నరుకూరు నుంచి కోడూరు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు (స్టేట్ బ్యాంక్ పక్కన) సర్వే నంబర్ 7/1, 7/2, 8, 9/ఏ, 9/బి, 10ఏలలోని సుమారు 8.50 ఎకరాల్లో కౌస్తుభం ఎస్టేట్స్ డివైన్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఓ వెంచర్ నిర్మించారు. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (నుడా) కింద ఈ వెంచర్ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే రియల్టర్లు ముందస్తు ఎటువంటి అనుమతులు పొందకనే దర్జాగా ప్లాట్లు అమ్మేస్తుండడం గమనార్హం. ముఖ్యంగా ఈ వెంచర్ గుండా నీటి పారుదల శాఖకు సంబంధించిన రెండు పారుదల కాలువలు వెళ్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇరిగేషన్ శాఖ అనుమతి తీసుకోకనే ఈ రెండు పారుదల కాలువలు పుడ్చేయడం గమనార్హం. అంతేకాకుండా వెంచర్ విస్తీర్ణంలో 10 శాతం పబ్లిక్ పర్పస్ (ప్రజా ఉపయోగాలకు) అంటే పార్కు, గ్రంథాలయం, దేవాలయం తదితరాల కోసం పంచాయతీకి రిజిస్టర్ చేయలేదు. రాష్ట్ర వ్యాప్తంగా "రెరా" నిబంధనలు ఉల్లంఘిస్తున్న పలు రియల్ ఎస్టేట్ సంస్థలపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్న సంగతి తెలిసిందే. రిజిస్ట్రేషన్ పొందకుండా ప్రకటనలు, మార్కెటింగ్ కార్యకలాపాలు కౌస్తుభం వెంచర్ యాజమాన్యం చేపడుతుండడం విడ్డూరం. కాగా నిబంధనలకు పంగనామాలు పెట్టి ఏర్పాటు చేసిన "కౌస్తుభం" వెంచర్ పై అధికారులు మౌన వ్రతం పాటిస్తుండడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి నిర్మించిన ఈ వెంచర్లో ప్లాట్లు కొన్ని వారు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోక తప్పని పరిస్థితి. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు జోక్యం చేసుకొని నిబంధనలకు తూట్లు పొడిచి నిర్మించిన కౌస్తుభం వెంచర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయలేదు : సెక్రటరీ అజీజ్

పబ్లిక్ పర్పస్ కింద పంచాయతీకి కేటాయించాల్సిన పది శాతం భూమిని ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేయలేదని కార్యదర్శి అజీజ్ వివరణ ఇచ్చారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.